

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## సచివాలయ సేవలు మరింత విస్తృతం



**కోవూరు,డిసెంబరు 21ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు వారి ముఎంగిటకే అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల ద్వారా మరింత విస్తృతమైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు , కోవూరులోని గ్రామ సచివాలయాలను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు 540 రకాల సేవలను అందిస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. ఈ రెండు సచివాలయాల పరిధిలో స్పందనకు వచ్చిన అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అదేవిధంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని , ఆ దిశగా లబ్దిదారుల్లో సచివాలయ ఉద్యోగులు మరింత అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా సచివాలయ ఉద్యోగులు వేళలు పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, గ్రామ సచివాలయ కార్యదర్శి చందన, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు జిల్లా పర్యటనపై టీడీపీ నేతల సమీక్ష



**నెల్లూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 28, 29, 30 తేదీల్లో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా.చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ మాజీమంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ జడ్.శివప్రసాద్, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ.విజేత, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూటూరు.మురళికన్నబాబు, మాజీ జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డిలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించుకున్నారు. చంద్రబాబు పర్యటన విజయవంతం చేసే దిశగా కొన్ని నిర్ణయాలను తీసుకున్నారు.

## లక్ష్య అవార్డుకు ఎంపికైన కావలి ఏరియా వైద్యశాల



**కావలి, డిసెంబరు 21 ప్రభాతవార్త** కావలి ఏరియా వైద్యశాల లక్ష్య అవార్డుకు ఎంపికైంది. బుధవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్, ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కామంచి సుబ్బారావు మెమోంటోను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడారు. 2021-22 సంవత్సరానికి కావలి ఏరియా వైద్యశాల 'లక్ష్య' అవార్డుకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఏరియా వైద్యశాలలో డాక్టర్లు, సిబ్బంది పనితీరు, మెయింటెనెన్స్‌కు సంబంధించి ఈ అవార్డు లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇద్దరు ఆడిటర్లు కావలి ఏరియా వైద్యశాలను నకసిక పర్యంతం పరిశీలించడంతో పాటు ఆడిట్ నిర్వహించారన్నారు.ఈ ఆడిటర్లు వైద్యశాల పనితీరు 75 శాతం మార్కులు ఇచ్చారన్నారు. దీంతో ఈ వైద్యశాల లక్ష్య అవార్డుకు ఎంపికైందన్నారు. 3 లక్షల రూపాయల ప్రైజ్ మనీ అందజేశారన్నారు. ఈ ప్రైజ్‌మనీలో 25 శాతం వైద్యశాల సిబ్బందికి, 75 శాతం వైద్యశాల మెయింటెనెన్స్‌కు వినియోగించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ లక్ష్యాలను ఛేదించేలా కావలి ఏరియా వైద్యశాలను అన్ని కోణాలలో తీర్చిదిద్దుతామని, పేదలకు మెరుగైన వైద్యం అందిస్తామని ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యంవో ప్రసాద్‌కు కూడా కలెక్టర్ మెమోంటో అందజేశారు.

## నెల్లూరు డీఆర్‌డీఎకు స్కాచ్ సంస్థ సిల్వర్ అవార్డు



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో నెల్లూరు డీఆర్‌డీఏకు స్కాచ్ అవార్డు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. జీవనోపాధుల కల్పనలో రాష్ట్రంలోనే జిల్లాలో వినూత్నంగా చేపట్టిన పేరటి కోళ్ల పెంపకం ద్వారా సత్ఫలితాలు సాధించినందుకు నెల్లూరు డీఆర్‌డీఏకు స్కాచ్ సంస్థ సిల్వర్ అవార్డును అందించిన విషయం తెలిసిందే. ఢిల్లీలో జాతీయ స్థాయి అవార్డు అందుకున్న డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచి జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చినందుకు డీఆర్‌డీఏ పీడీ సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలు, ప్రోత్సాహంతో ఈ పురస్కారం లభించిందని, ఇదే స్ఫూర్తితో నెల్లూరు డీఆర్‌డీఏను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామన్నారు.

## నేడు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ పర్యటన

**బిట్రగుంట, డిసెంబరు 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్‌జైన్ వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం విజయవాడ నుండి గూడూరు వరకు వివిధ రైల్వే స్టేషన్‌లను, రైల్వే కార్యాలయాలను తనిఖీలు చేపట్టనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. అందులో భాగంగా బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో కూడా సుమారు 40 నిమిషాల పాటు రైల్వే జియం పర్యటన వుంటుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే జియం పర్యటనను దృష్టిలో వుంచుకొని రైల్వే అధికారులు అప్రమత్తమై రైల్వే పరిసరాలను, కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్దారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన సియం జగన్



**కావలి, డిసెంబరు 21 ప్రభాతవార్త** విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి విద్యకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. సియం జన్మదినాన్ని పురస్కరించుకొని కావలి జిల్లా పరిషత్ హైస్కూలు, క్రీడా మైదానాలలో బుధవారం జరిగిన కార్యక్రమాలలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులకు బిడ్డలు ఆస్తి అయితే ఆ బిడ్డలకు తాను ఇచ్చే ఆస్తి విద్యేనని భావించి కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులు ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు. ఆర్థిక సమస్యలతో పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదన్న సంకల్పంతో భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యా వ్యవస్థ అభివృద్ధికి వినూత్న పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అమ్మఒడి, నాడు-నేడు పథకాలతో ప్రతి పేద బిడ్డకు చదువు కోసం డబ్బులు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా జగనన్న తీర్చిదిద్దారన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను సులభంగా అందించాలన్న లక్ష్యంతో బైజూస్ కంటెంట్‌తో రూపొందించిన ట్యాబ్‌లను ఉచితంగా అందజేసిన ఘనత సియంకు దక్కిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా ఉన్నతంగా రాణించాలని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే భూమి, ఇల్లు తదితర ఆస్తులు శాశ్వతంగా వుండకపోవచ్చునని అయితే జగనన్న ఇచ్చే విద్య మాత్రం శాశ్వతంగా, తోడుగా వుంటుందన్నారు. హ్యాపీ బర్త్‌డే జగన్ మామయ్య అన్న నినాదాల కేరింతల హోరులో సియం జన్మదిన కేక్‌ను కట్ చేశారు. కావలి జెడ్పీ హైస్కూలు క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్, రక్తదాన శిబిరాన్ని మంత్రి కాకాణి ప్రారంభించారు. క్రీడాకారులకు కిట్లు అందజేశారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, ఎంపిపి కొండమ్మ, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు, ఉప విద్యాశాఖాధికారి హరిప్రసాద్, కావలి ఆర్డీవో శీనానాయక్, కావలి డిడివో కనకదుర్గా భవానీ, కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, పాఠశాల హెచ్‌యం నీరజ,వైసిపి కావలి నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబురావు, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి సోదరులు, గంధం ప్రసన్నాంజనేయులు, కనమర్లపూడి వెంకట నారాయణ, దామిశెట్టి సుధీర్‌నాయుడు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, వైసిపి నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మకర్తలా...పెత్తందారులా?

### - తొలి తీర్థం కోసం రగడ
### - భక్తులకు ఇక్కట్లు

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** పవిత్ర ధనుర్మాసంలో శ్రీ రంగనాథుని దేవస్థానంలో బుధవారం తెల్లవారుజామున ధర్మకర్తల పెత్తనం కోసం పంతాలకు పోవడంతో వందలాది మంది భక్తులు తీర్థప్రసాదాలు అందక నిరాశగా వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. పరిస్థితిని తెలుసుకుని అధికారులు వస్తారనుకుంటే అదీ లేదు. భక్తులు ఫోన్ చేసినా స్పందన లేదు. పూజారులు నిరీక్షించగా భక్తులకు తీర్థం, శఠారీ అందక వెనక్కువెళ్లిన ఘటన బుధవారం తెల్లవారుజామున శ్రీరంగడి సాక్షిగా చోటు చేసుకుంది. భక్తుల కథనం మేరకు.. ఈ నెల 16 నుంచి ధనుర్మాసం ప్రారంభమైంది. ప్రతి రోజూ తెల్లవారుజామున 5:30 గంటలకు గోదాదేవి అండాల్ గోష్టిలో పాశురాలు పఠించి వచ్చిన భక్తులకు తీర్థం, శఠారీ, ప్రసాద వితరణ జరుగుతుంది. అందుకోసం భక్తులు తెల్లవారుజామున 4 గంటలకే శ్రీ రంగనాథుని దేవస్థానానికి చేరుకుంటారు. స్వామికి నిర్వహించే రోజు వారీ కార్యక్రమాలు, గోదాదేవి పఠించిన పాశురాలు అనంతరం నక్షత్ర హారతి చూసిన భక్తులకు తీర్థం, శఠారీ, ప్రసాద వితరణ జరుగుతుంది. బుధవారం నాడు ధర్మకర్తల మండలి సభ్యుల్లో ఒకరు తొలి తీర్థం తనకే ఇవ్వాలని పట్టుబట్టగా పూజారులు మాత్రం తొలి తీర్థం హక్కు కలిగిన స్థానాచార్యుడికి మాత్రమే ఇస్తామని చెప్పారు. ఈ వివాదం అరగంట పాటు జరిగింది. అక్కడే ఉన్న మరో ధర్మకర్తల మండలి మహిళా సభ్యురాలు భక్తుల్ని నిరాశపరచడం భావ్యం కాదని సాటి ధర్మకర్తల మండలి సభ్యుడికి నచ్చచెప్పేందుకు ప్రయత్నించగా ఆయన ససేమిరా అనడమే కాకుండా తీర్థం, శఠారీ తనకే ఇవ్వాలని అడ్డుపడి పట్టుబట్టాడు. దీంతో వందలాది మంది భక్తులు నిరాశగా వెనుతిరిగారు. సమస్యను పరిష్కరించాల్సిన దేవస్థానం అధికారులు గుడిలో అందుబాటులో లేకపోగా చాలాసేపు ఫోన్‌లో కూడా అందుబాటులోకి రాలేదు. శ్రీ రంగనాథుని సన్నిధిలో తరచూ ఇలాంటి వివాదాలు జరుగుతుండగా వందలాది మంది భక్తుల సాక్షిగా పంతాలు, పెత్తనం కోసం పాకులాడే ధర్మకర్తల వ్యవహారం బహిరంగంగా వెలుగులోకి వచ్చింది. స్థానాచార్యులుగా ఉండే ఒక ధర్మకర్త దేవుని సన్నిధిలో ఆయన తన మర్యాదల కోసం



పాకులాడుతున్నారే తప్ప భక్తులను పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తొలి తీర్థం ఏ సమయాల్లో ఎవరికి ఇవ్వాలని దేవస్థానం అధికారులు నిర్ణయించి ఉన్నారు. కానీ తాను ధర్మకర్తల మండలి సభ్యుని కాబట్టి మిగిలిన హక్కుదారులకు తొలి తీర్థం ఇవ్వడానికి వీలు లేదని తనకే ఇవ్వాలని ఆయన పట్టుబట్టడంతో సమస్య తలెత్తింది. కొంతమంది భక్తులు పూజారుల వద్దకు వెళ్లి ఆలయ నిబంధనలకు అనుగుణంగా ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా తీర్థం, శఠారీ ఇవ్వాలని చెప్పడం, భక్తులు కేకలు పెట్టడంతో చివరికి భక్తులకు తీర్థం ఇచ్చారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా దేవాలయాల్లోకి సామాన్య భక్తులను రానివ్వలేదు. ప్రస్తుతం భక్తులను అనుమతిస్తున్నా.. కొంతమంది ధర్మకర్తల తీరుకు భక్తులకు ఆశాభంగం తప్పడం లేదు. ధర్మకర్తల మండలి సభ్యులంటే స్వామి వారి సేవలను సామాన్య భక్తులకు దగ్గర చేయాలే కానీ వారి స్వార్థం కోసం ఈ విధంగా చేయడం ఏమిటని భక్తులు బాధపడుతూ వెళ్లిపోయారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు కచ్చితమైన నిర్ణయాలు తీసుకుని భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, స్వచ్ఛ నెల్లూరు సాకారినికి కృషి చేయాలని అధికారులు, సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 21వ డివిజన్ మాగుంట లేఅవుట్, వనంతోపు తదితర ప్రాంతాలను కమిషనర్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికంగా ఉన్న వివిధ వీధుల్లో డ్రైను కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, దోమల నిర్మూలనకు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్థానికంగా ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రజా పార్కును సందర్శించిన కమిషనర్ పార్కులో అవసరమైన మౌలిక వసతులు, క్రీడా వ్యాయామ సామగ్రిని వెంటనే అందుబాటులోకి తేవాలని సూచించారు. పార్కులో పచ్చదనం పెంచేందుకు, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొయిళ్ల గౌరి, హెల్త్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలి

**నెల్లూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** కరోనాపై డేంజర్ సంకేతాలను కేంద్ర ఆరోగ్యశాఖ ఏపీకి రాసిన లేఖకు స్పందిస్తూ జిల్లాలో ప్రజలకి మెరుగైన వైద్యం అందించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ బుధవారం ఒ ప్రకటనలో కోరారు. ప్రపంచదేశాల్లో కరోనా తీవ్రత అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తం అయిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు వారానికి 35లక్షలు నమోదు అవుతున్నాయని భారత్‌లో కూడా అప్రమత్తంగా ఉండాలని లేకుంటే రెండేళ్ళ నాటి పరిస్థితులు తిరిగి పునరావృత్తం అయ్యే అవకాశం ఉందని అన్నారు. కరోనా బారినపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వైద్యశాలల్లో సరిపడా సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా కరోనా తిరిగి వేగవంతంగా ప్రబలే అవకాశాలు ఉన్నాయని, జిల్లాలోని ప్రజలు తగు జాగ్రత్తలతో బయటకు రావాలని ఆయన సూచించారు. ఇటువంటి విపత్కర పరిస్థితిలో అందరు చైతన్యవంతంగా ఉండి కరోనా బారినుండి మీరు మీ కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ ఉందని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

## నీతిమాలిన,పనికిమాలిన చంద్రబాబు కావలికి వస్తున్నాడు



**కావలి, డిసెంబరు 21 ప్రభాతవార్త** నీతిమాలిన, పనికిమాలిన టిడిపి నాయకుడు చంద్రబాబునాయుడు కావలికి వస్తున్నాడని ప్రజలు అప్రమత్తంగా వుండాలని వ్యవసాయ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తనదైన శైలిలో చంద్రబాబుపై ధ్వజమెత్తారు. సియం జన్మదినాన్ని పురస్కరించుకొని కావలి జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం జరిగిన వేడుకలలో మంత్రి కాకాణి పాల్గొని మాట్లాడారు. ఈ జిల్లాకు చంద్రబాబు వస్తాడంటే ఈ జిల్లా టిడిపి నేతలు సుముఖం వ్యక్తం చేయకపోవడంతో ఆయన పర్యటన వాయిదా పడిందన్నారు. జనాన్ని తోలలేక, డబ్బులు ఖర్చు పెట్టలేక ఈ జిల్లా టిడిపి నేతలు విముఖత వ్యక్తం చేయడం జరిగిందన్నారు. అయితే ఏమైందో తెలియదు కానీ కావలికి చంద్రబాబు వస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు పెన్షన్ 2 వేలు ఇచ్చారన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాట ప్రకారం పెన్షన్‌ను పెంచుతూ కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారన్నారు. చంద్రబాబు మాటలు నమ్మితే మోసపోవాల్సిందేనన్నారు. రానున్న ఎన్నికలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ సాధిస్తారన్నారు.

# రాష్ట్రానికి శాశ్వత సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి



**వెంకటాచలం డిసెంబర్ 21 ప్రభాతవార్త** రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కోనసాగాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వేడుకలను మంత్రి కాకాణి ఆధ్వర్యంలో బుదవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిదిలోని చెముడుగుంట వద్ద ఉన్న శ్రీడ్స్ కళ్యాణ మండపములో బారీ కేక్ కట్ చేసి. రెడ్‌క్రాస్ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబరాని మంత్రి కాకాణి ప్రారంబించారు.అనంతరం అయన మాట్లడుతూ రాష్ట్ర చరిత్రలో కనీవిని,ఎరుగని,అన్ని వర్గాలు ప్రజలకు సంక్షేమా పదకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచరన్నారు.అందుకే సిఎం జన్మదినాన్ని ప్రజలు పండుగలా చేయటమే దానికి నిదర్శనం అన్నారు.గత మూడు రోజులుగా మొక్కలు నాటడం,రంగవల్లిలు క్విజ్,వ్యాచరచన, క్రీడా పోటీలు,రక్తదాన శిబరాలు,అనేక రకాలు యసేవ కార్యక్రమములు నిర్వహించటం జరిగిందన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రికి అశీస్సులు అందిస్తున్నారు.ప్రతి పేదవాడికి నేరుగా ఇంటి వద్దకే పదకాలకు రూప కల్పన చేశారన్నారు.వైయస్ ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు.

రెడ్‌క్రాస్ చెర్మన్ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి,సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకురాలు కోదూరు కల్పలతరెడ్డి ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, మోహన్‌నాయడు, సర్వేపల్లి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు. జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండల వెంకటశేషయ్య,పాల్గొన్నారు.

## బోగోలులో పట్టపగలే చోరీలు



**బిట్రగుంట, డిసెంబరు 21 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని బృందావనం వీధి, చెంచు లక్ష్మీపురం ప్రాంతాలలో బుధవారం ఉదయం పది నుండి 11.30 గంటల లోపు వరుస చోరీలు జరి గాయి. ఈ చోరీలలో సుమారు 15 సవర్ల వరకు బంగారం,కొంత నగదు దొంగతనం జరిగినట్లు బా ధితులు లోకనాధస్వామి, మనోహర్‌లు బిట్రగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందు కున్న ఇన్‌చార్జ్ ఎస్ఐ సుమన్ సంఘటన స్థలానికి వెళ్లి క్లూస్‌టీం ద్వారా వేలి ముద్రలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. ఒకే రోజు బోగోలులో వివిధ చోట్ల జరిగిన వరుస చోరీలతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి భయభ్రాంతులకు గురవుతున్నారు.

## జన్మదినోత్సవానికి మొక్కలు నాటడం అభినందనీయం



**కావలి రూరల్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** సంయుక్త సేవా సంస్థ ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్‌రెడ్డిల పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటడం అభినందనీయమని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం.అజిత్‌బాబు తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి సెంటాన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణలో బుధవారం గంధం ప్రసన్నాంజనేయులు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డిల జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. అనంతరం అజిత్‌బాబు మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు సందర్భంగా ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా 2023 సంవత్సరంలో పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు, శివప్రసాద్‌రెడ్డిలకు సంయుక్త సేవా సంస్థ ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటాన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయిని విమల రుభి, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండాపురంలో ఘనంగా సియం జన్మదిన వేడుకలు



**కొండాపురం, డిసెంబరు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొండాపురంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు వైసిపి మండల కన్వీనర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## విజేతలకు బహుమతులు పంపిణీ



**కోవూరు,డిసెంబరు 21ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం కోవూరు ఎమ్మెల్యే సూచనల మేరకు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం రన్నింగ్ రేస్, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్‌అండ్ స్పూన్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, రాజగోపాల్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, వైసీపీ నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, ఎం. చిరంజీవి, జెబేర్ బాషా, శివకుమార్‌రెడ్డి, సాయికుమార్, జగదీష్, గంగవరం గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, తదితరులు ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణాలకు లబ్దిదారులు సహకరించాలి



**కోవూరు,డిసెంబరు 21ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యే ందుకు లబ్దిదారులు తమవంతుగా పూర్తిస్థాయిలో సహకరించాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని గుమ్మలదిబ్బ జగనన్న కాలనీలో బుధవారం ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పాల్గొని సాంప్రదాయబద్దంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ మహత్తర అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి, సుప్రజ, రాజగోపాల్, అల్లాభక్షు, కమలాకర్, తదితరులు ఉన్నారు.

## తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సీఎంకు రుణపడి ఉంటాం




**నెల్లూరు టౌన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా భట్రాజు పొగడ్తలు అనే పదాన్ని నిషేధించడం అభినందనీయమని, సీఎంకు తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆంధ్రప్రదేశ్ భట్రాజు సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భట్రాజు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు బి.వి.నగర్‌లోని కార్యాలయం నందు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామరాజు మాట్లాడుతూ భట్టు దీవెన బ్రహ్మదీవెన అని ఆర్యోక్తి కవులుగా, కళాకారులుగా, అవధానులుగా, ఘనాపాటీలుగా అవపోషణ పట్టినటువంటి గొప్ప కులమైన భట్రాజు కులాన్ని కొందరు రాజకీయ నాయకులు, సినిమా, సీరియల్స్, సమావేశాల్లో ఇతరులు భట్రాజు పొగడ్తలు అని హేళన చేస్తూ మా కులాన్ని మానసిక క్షోభకు కారణమవుతున్నారు. ఇటువంటి తరుణంలో ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా భట్రాజు పొగడ్తలు అనే పదాన్ని నిషేదిస్తూ జీవో ఎంఎస్ 60 జారీ చేసేందుకు కృషి చేసిన జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాలగిరి అల్లూరురాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జయరామరాజు, పి.కృష్ణచైతన్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న జరిగే రాష్ట్ర స్థాయి సర్పంచుల సదస్సును విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** విజయవాడ, తాడేపల్లి గ్రామంలో వచ్చే ఏడాది జనవరి నెల 5వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి సర్పంచుల సదస్సుకు అధిక సంఖ్యలో సర్పంచులందరూ హాజరై విజయవంతం చేయాల్సిందిగా పంచాయతీరాజ్ గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల సర్పంచుల సంక్షేమ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు చిలకలపూడి పాపారావు పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనవరి 5న జరిగే సదస్సులో రాష్ట్ర స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. సర్పంచుల సంక్షేమం కోసం భవిష్యత్తు కార్యచరణపై చర్చ జరుగుతుందని, సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా సర్పంచులను ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల సమస్యలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. సర్పంచుల గౌరవ వేతనం రూ.3వేల నుంచి రూ.15వేలకు పెంచాలని, ఈ వేతనాలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని సర్పంచుల ఆధ్వర్యంలోనే గ్రామ సచివాలయాల కార్యకలాపాలు జరగాలని, వలంటీర్లు, సిబ్బంది కూడా సర్పంచుల ఆధీనంలోనే ఉండాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు పీఎంఎఫ్ఎస్ లింకేజి ఉన్న కొత్త బ్యాంకు ఖాతాలలోనే నేరుగా కేంద్రం ప్రతి పంచాయతీకి జమ చేయలని, గడప గడపకు ప్రోగ్రాం కింద ప్రతి సమస్య పరిష్కారానికి విడుదల చేస్తున్న రూ.20 లక్షల నిధులు సర్పంచుల పరిధిలో జరిగే విధంగా ఆదేశాలు జారీ చేయాలని వారు తమ డిమాండ్లలో పేర్కొన్నారు. మైనర్ పంచాయతీ కరెంటు బిల్లులు, తాగునీటి సరఫరాకు, వీధి లైట్లకు పూర్తిగా ర రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, ఉచితంగా కరెంటు ఇవ్వాలని, సచివాలయాలపై వచ్చే ఆదాయాలను గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయాలని సర్పంచులు విధి నిర్వహణలో మరణిస్తే రూ.20 లక్షలు ప్రమాద బీమా సదుపాయాలను ప్రభుత్వమే భరించాలని, మైనర్, మేజర్ గ్రామ పంచాయతీలకు విద్యుత్ శాఖ ఇష్టానుసారంగా చక్ర వడ్డీ, సబ్‌చార్జ్‌లు వేస్తున్నారని, వీటిని రద్దు చేయాలని ఏపీ పీఆర్ కమిషనర్ ఇచ్చిన మెమోను పూర్తిగా రద్దు చేయాలని, గ్రామ పంచాయతీలు సిబ్బందికి రివైజ్‌డ్ పే స్కేల్ భరించే స్థితిలో లేవని, 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్రం నుంచి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి సర్పంచులంతా కూడా బిల్లులను అప్‌లోడ్ చేసిన తరువాత వెంటనే బిల్లులు పాస్ అయ్యే విధంగా రాష్ట్ర ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేయాలని తమ డిమాండ్‌లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి గ్రామ సర్పంచులందరూ అధిక సంఖ్యలో జనవరి 5న జరిగే సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో షేక్ అల్లాభక్షు, మంచాల సాంబశివరావు, సి.హెచ్.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు కలిగిన వారికి పని కల్పించాలి



**సైదాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి పని కల్పించి కూలీల శాతం పెంచాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న పనులకు కూలీల శాతం అత్యధిక సంఖ్యలో పెంచాలని తెలిపారు. పనులకు హాజరైన కూలీల వివరాలు ఎన్ఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అదేవిధంగా అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా గతంలో నాటిన మొక్కలు చనిపోయి ఉంటే ఆ స్థానంలో కొత్త మొక్కలు నాటాలన్నారు. త్వరలో జరగబోవు సోషల్ ఆడిట్‌కు సంబంధించి పూర్తి స్థాయిలో రికార్డులను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మురళీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించకపోతే చర్యలు



**సైదాపురం, డిసెంబరు 21,ప్రభాతవార్త:** గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తించే సిబ్బంది సమయపాలన పాటించకుంటే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ హెచ్చరించారు. మండల పరిధిలోని లింగసముద్రం గ్రామంలోని సచివాలయాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలు, పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ సచివాలయాలలో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించకపోతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామ వలంటీర్ల పని తీరు కూడా సరిగా లేదని, వారిలో మార్పు తెచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆ గ్రామంలో ఎంపీయుపీ పాఠశాలను పరిశీలించారు.

## ఇంటికే కుల ధ్రువీకరణ పత్రం



**సైదాపురం, డిసెంబరు 21, పభాతవార్త:** మండలంలో పదో తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు వారి ఇంటికే వెళ్లి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని తహసీల్దారు పి.కృష్ణ తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయ ంలో రెవెన్యూ అధికారులుకు, సిబ్బందికి బుధవా రం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు సంబంధించి వారి ఇంటికి వెళ్లి కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని ఆదేశాలివ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు సంబంధించిన డేటాను గ్రామ రెవెన్యూ అధికారుల లాగిన్‌లో నిక్షిప్తమయిందని, ఆ డేటాను పరిశీలించి ఆర్ఐ, తహసీల్దారు లాగిన్‌కు వచ్చిన వెంటనే అప్రూవల్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సచివాలయంలో కుల ధ్రువీకరణ పత్రాన్ని డౌన్‌లోడ్ చేసి గ్రామ వలంటీర్ల ద్వారా విద్యార్థుల ఇంటికి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా చుక్కల భూములు 1929 సర్వే నెంబర్లలో నమోదై ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వం సర్క్యులర్‌ను జారీ చేయడం జరిగిందన్నారు. దీంతో చుక్కల భూముల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ముఖ్యంగా నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లలో భాగంగా ఎవరైతే పట్టా పొందారో వారు కచ్చితంగా ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ ప్రసాద్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం



**సైదాపురం, డిసెంబరు 21, పభాతవార్త:** రాష్ట్రంలోని పేదల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పరిపాలన సాగిస్తున్నారని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెమిర్తి జనార్ధన్‌రాజు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బుధవారం భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధులు, రోగులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రాజు మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయాలు, వలంటీరు వ్యవస్థ ద్వారా నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు పోలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుంటమడుగు శ్రీనివాసరాజు, కొండూరు యోగిరాజు, భాస్కర్‌రావు, సురేష్‌బాబు, నారాయణరెడ్డి, వివేక్‌రెడ్డి, ఈశ్వరరాజు, సుబ్బారెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, శేషయ్యనాయుడు, వెంకటరమణయ్య, ప్రసాద్‌రాజు, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ



**సైదాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** దేశ సైనిక సంక్షేమ నిధి కొరకు సైదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వ్యాపారస్థులు, ప్రయాణికుల నుంచి బుధవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సుమారు రూ.5వేలు సేకరించి ఎంఈవో ద్వారా జిల్లా కలెక్టర్‌కు పంపడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మ తెలిపారు. పీడీ కోటేశ్వరరావు, పీఈటీ శివకుమార్, ఉపాధ్యాయులు ఉమాశంకర్, మాధవీలత తదితరులు ఉన్నారు.

## నాసిరకమైన ఎరువులు అమ్మితే చర్యలు



**సైదాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని పురుగుమందుల దుకాణదారులు నాసిరకమైన ఎరువులు అమ్మితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి తెలిపారు. సైదాపురంలో ఉన్న ఎరువు మందుల దుకాణాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్ని శ్యాంపిల్స్‌ను తీసుకుని వాటిని అమరావతికి పంపిస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ కలిగిన వారు మాత్రమే దుకాణాలు నిర్వహించాలన్నారు. నాసిరకమైన మందులు అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ముస్లింలను ఊచకోత కోస్తున్న వైసీపీ నేతలు

**నెల్లూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం :** జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆ పార్టీ నేతలు ముస్లింలను ఊచకోత కోస్తున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ బుధవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం నరసరావుపేటలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకుడు, కార్యకర్త ఇబ్రహీంను వైసీపీ నేతలు హత్య చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మాచర్లలో మొన్నటి విధ్వంసాన్ని మరువక మునుపే పల్నాడులో మరో ముస్లిం కార్యకర్తను పొట్టన పెట్టుకున్నారన్నారు. ముగ్గురు ఉన్మాదులు పల్నాడును వల్లకాడు చేస్తున్నారన్నారు. ఈ దురాగతానికి పాల్పడిన ఎమ్మెల్యే గోపిరెడ్డి.శ్రీనివాసరెడ్డి అనుచరుడుపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. వైసీపీ ఉన్మాదులను రాష్ట్రం నుంచి ప్రజలు తరిమే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, వైసీపీ నాయకులు, కార్యకర్తలు క్రూరమృగాల్లా టీడీపీ కార్యకర్తలను వేటాడి మరీ చంపుతున్నారని ఆరోపించారు. జగన్ పుట్టినరోజు బహుమతిగా మైనార్టీ సోదరుడి శవాన్ని స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి అందించారు. ఇకనైనా హత్యా రాజకీయాలు ఆపకపోతే వైసీపీకి మిగిలేది శంకరగిరి మాన్యాలేనన్నారు. ఇబ్రహీం కుటుంబానికి ఎల్లవేళలా టీడీపీ అండగా ఉంటుందని, ఇబ్రహీం ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## సీతారామపురం వైసిపి మండల కన్వీనర్‌గా దుర్గా ప్రసాద్‌యాదవ్



**సీతారామపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త:** మండల వైసిపి కన్వీనర్‌గా అయ్యవారిపల్లి సర్పంచ్ చింతనబోయిన దుర్గాప్రసాద్‌యాదవ్‌ను నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ప్రకటించారని మాజీ కన్వనర్ పాణం రమణయ్య తెలిపారు.ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతు మండలంలోని నాయకుల మధ్య ఉన్న అంతర్గత విబేదాలనుతొలగించి అందర్ని కలుపుకొని బోయి ప్రతి ఒక్కరి సూచనలను పాటిస్తు మండలంలో వైసిపిని మరింత బలోపేతం చేస్తానని రాబోయే ఎన్నికలలో సీతారామపురం మండలం తరపున వైసిపికి భారీ మెజార్టీని తీసుకొని వచ్చేలా కృషి చేస్తామన్నారు. 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి,ఎమ్మెల్యేగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిల విజయానికి అందరి సహకారంతో పనిచేస్తామన్నారు.

## మైనారిటీ బాలుర గురుకులం పాఠశాలలో ఘనంగాజగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు టౌన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భ ంగా నెల్లూరు రూరల్ మైనారిటీ వింగ్ ఆధ్వర్యంలో ఆటోనగర్ నం దు గల మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నగర వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం 300 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఉత్తమ విద్యను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బాటలు వేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ట్యాబ్‌లను అందించి పేద విద్యార్థులకు మోడరన్ విద్యను అందించే ప్రయత్నం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి, మైనారిటీ సంక్షేమ అధికారి వారి కార్యాలయ సూపరింటెండెంట్ రఘుకుమార్, సిబ్బంది అబ్దుల్ వహబ్, స్థానిక కార్పొరేటర్ సత్తార్, డివిజన్ ఇన్‌చార్జ్ సాయిరెడ్డి, 34 డివిజన్ ఇన్‌చార్జ్ ర ఇయాజ్, జెడ్పీటీసీ అల్లాభక్షు, జిల్లా వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ సందానీబాషా, మైనారిటటీ నాయకులు షంషుద్దీన్, జిలానీ, మౌలా, జాహిద్, ఆరిఫ్, హంషీద్ అలీ, షాన్‌వాజ్, అమీర్‌జాన్, ఖాదర్‌బాషా, హయాత్, సూరిబాబు, అమర్, నవీద్, పఠాన్‌గౌస్, జహీర్, అంజాద్, మొహమ్మద్ గౌస్, మంజూర్ రహంతుల్లా, జిలానీబాషా, వాజిద్, దావూద్, సికిందర్, ఖాదర్‌బాషా, కరిముల్లా, షఫీ, సాజిద్, బుజ్జి, ఖలీల్, రఫి, అహ్మద్ ఆసిఫ్, కాలేషా, బాలుర గురుకుల పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిఫల్ కార్యలయంలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వ హించారు. నగరపాలక పంచాయితీ చైర్మన్ మోర్ల సుప్రజ అద్యక్ష తన ఈకార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్బంగా చైర్‌పర్సన్ సుప్రజా మాట్లాడుతు అబివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వారు కొనియాడారు.ఈరాష్ట్రానికి శాశ్విత ముఖ్యమంత్రి అని చెప్పారు.బుచ్చిరెడ్డిపాలెం నగంపాలక పంచాయితీ రక్షిత మంచినీటి పథకానికి 85 కోట్లు మంజూరు చేయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ,ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,ఎంపిపి మనె న్నపల్లి శ్రీనివాసులు, టంగుటూరు మల్లికార్జునరెడ్డి,ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి,మేనకూరు సీతారామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,మోర్ల మురళీ, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, చీర్ల ప్రసాద్,చలంచర్ల శ్రీదేవి,పుట్టా లక్ష్మీకాంతమ్మ,షేక్ షకిలా,పఠాన్ నస్రీన్,కంఠా అనంతమ్మ,రాచూరు సత్యనారాయణ,బెల్లం మల్లారెడ్డి,మోర్ల జయంతి,బిట్రగుంటప్రమీలమ్మ, మోర్ల భరత్, పర్రిబాబు,తదితరులు కేకున్ కట్ చేశారు.

## దివ్యాంగుల సమక్షంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**కావలి రూరల్, డిసెంబరు 21 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు కావలి ఏరియా వైద్య శాలలో కావలి నియోజకవర్గ వైసిపి దివ్యాంగుల అధ్యక్షులు పోసిన వెంకట్రావు ఆధ్వ ర్యంలో బుధవారం దివ్యాంగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఏరియా వైద్యశాల మెడికల్ సూప రింటెండెంట్ డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దివ్యాంగుల అధ్యక్షులు పోసిన వెంకట్రావు మా ట్లాడుతూ పేద ప్రజలకు, దివ్యాంగులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజుని దివ్యాంగుల సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు అండగా వుండాలని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌యం వో ప్రసాద్, వైసిపి దివ్యాంగుల సంఘం కావలి పట్టణ అధ్యక్షులు తల్లిబోయిన శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు షేక్ నూర్‌బాబు, కావలి మండల అధ్యక్షులు తాతా సుబ్బారావు, ఉపాధ్యక్షులు స్వాములు, దివ్యాంగ నేతలు టి.శివ, బి.నరసింహం, కృష్ణ, రసూల్, రవి, నజీర్, లక్ష్మి తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

## వెంగారెడ్డిపాళెం జగనన్న జన్మదిన వేడుకలు



**సంగం డిసెంబర్ 21 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 50 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.గ్రామ సర్పంచ్,వైసిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి మొదటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం కేకున్ కట్ చేసి గ్రామ ప్రజలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆదర్శ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు.తం డ్రికి తగ్గ తనయుడుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి జగనన్న జన్మదిన వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి కేకున్ కట్ చేసి,మొక్కలునాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అభివృద్ధికి,సంక్షేమానికి నిర్వచనం చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య, వైసిపి నాయకులు కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, జొన్నవాడ దేవస్దానం ట్రస్టుబోర్డు మెంబర్ గుమ్మ రఘురామయ్య ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సచివాలయంలో కేకును కట్ చేసి సిబ్బందికి ,వాలింటర్లకు పంచిపెట్టారు.అలాగే అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారుల మద్య కేకున్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వారు కొనియాడారు.

## వైయస్ జగన్మోహన్‌రెడ్డి 50వ పుట్టినరోజున కలిగిరిలో వైసిపి సంబరాలు

**కలిగిరి,డిసెంబర్21, ప్రభాతవార్త;**రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి 50వ పుట్టిరోజు పురస్కరించుకొని కలిగిరి మండలంలో వైసిపి నేతలుపుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.వైయస్ విగ్రహాలకు పూలమాలలు వేసి బర్తడే కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కొన్నిచోట్లరోగులకు పండ్లు, వస్త్రదానాలు చేయగా మరికొన్నిచోట్ల అన్నదానాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జగన్‌మోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ఉదయగిరి డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఉదయగిరిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 50 వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,నియోజవకర్గ ప్రచార కార్యదర్శి ఎస్ శాంతకుమారి ఉదయగిరిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా 50 పుట్టినరోజు కనుక 50 కేజిల కేకున్ కట్ చేసి వైసిపి నాయకులకు ,కార్యకర్తలకు ప్రజలకు విందు ఏర్పాటు చేశారు.ఈకార ్యక్రమంలో పాల్గోన్న కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతు సిఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి నిండునూరెళ్ల ఆయురారోగ్యాలతో నిండు నూరెళ్ల ఉండాలని ,మరో 30 సంవత్సరాలు జగనే సిఎంగా ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సిఎం జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఆయన పెట్టిన ప్రతి పథకం ప్రజలకు మేలు చేకూరేలా ఉందని తెలిపారు. పెద్దఎత్తున కార్యకర్తలు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## అక్రమలేవుట్‌లకు నోటీసులు జారి చేయండి



**ఉదయగిరి డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఉదయగిరి మంలంలోని ఎంపిడిఒ కార్యాలయాన్ని డిఎల్‌పిఒ ఆదినారాయణ ఆఖస్మికంగా తీనీఖి చేశారు.మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మండలంలోని ఇంటిపన్నులు వసూలు చేయాలని సూచించా రు .అలాగే మండలంలోని అక్రమలేవుట్‌లను గుర్తించి నిబంధనలు పాటించాని వారికి నోటీసులు జారిచేయాలని చెప్పారు.ఈ సందర్బంగా పంచాయితీ కార్యదర్శలకు పాలన పరంగా ఏదైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తేవాలని కోరారు.ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, పంచాయితీ కార్యదర్శి అమర్‌నాద్‌రెడ్డి,మండల కో ఆర్డినేటర్ ఇమ్రాన్,తదితరులు పాల్గోన్నారు.

## ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటిన సర్పంచ్



**బిట్రగుంట, డిసెంబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకొని గ్రామ సర్పంచ్ గందూరు మం జుల బుధవారం అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ హిమబిందు నేతృత్వంతో మొక్కలునాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్ధులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్‌న్ కట్ చేసి పంపిణీ చేశారు.ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**బిట్రగుంట, డిసెంబరు 21 ప్రభాతవార్త** బోగోలులోని వైసిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ మద్ది బోయిన వీరరఘు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్ది బోయిన కీర్తన, బోగోలు సర్పంచ్ అనితలు కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడే ముఖ్య మంత్రి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరణను పొందాలని కోరారు. ఇటువంటి జన్మది నోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కౌసల్య, సుందర్‌రాజ్. కోఆప్షన్ మెంబర్ నాయబ్ రసూల్,పార్టీ సీనియర్ నాయకులు టి.పెంచలయ్య, టి.రమణయ్యనాయుడు, పర్రిఅంకులయ్య, మేకల శ్రీనివాసులు, మద్దిబోయినశేఖర్,షమీవుల్లా పాల్గొన్నారు.

## మంత్రిచే క్యాలెండర్ ఆవిష్కరణ



**బిట్రగుంట, డిసెంబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటకు చెందిన వైసిపి నేత గందూరు శ్రీనివాసులు రూపొందించిన నూతన క్యాలెండర్ 2023ని బుధవారం కావలిలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేత ఆవిష్కరింపజేసినట్లు బిట్రగుంట విలేకర్లకు ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబురావు, ఈతముక్కల చంద్రశేఖర్‌రావులు పాల్గొన్నారని తెలిపారు.

## సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:** దుష్టపాలకులు ఎందరున్నా, రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా, సంక్షేమ పథకాలను, అమలు చేస్తున్న, ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో బాగంగా కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెం గ్రామంలోని, విసిఆర్ అతిథిగృహ ప్రాంగణంలోని, పార్టీ కార్యాలయం నందు బుధవారం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య ఆధ్వర్యంలో మండల ఎంపిపి గాలిజ్యోతి మరియు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, "జై జగన్...జై జై జగన్." అనే నినాదల మధ్య పండుగ వాతావరణంలో మండల నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్ చేసినారు. అనంతరం ఈ సమావేశంలో అయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను పాల్గొన్నా మండల నాయకులకు, కార్యకర్తలకు, సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, వార్డు మెంబర్లకు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. వివిద రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఆదర్శంగా జగన్మోహన్‌రెడ్డి ఉన్నారు అని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న శాసనసభ్యులకు మార్గాదర్శకులుగా ఉంటూ, రాష్ట్రాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లతున్నా తెలిపారు. అటువంటి మహానేతకు, వారి కుటుంబ సభ్యులకు అయురారోగ్యాలతో ఉండాలని మనసారా భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. ప్రజల గుండెల్లో శాశ్వత ముఖ్యమంత్రిగా నిలిచిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, జెడ్పీటీసీ సరోజమ్మ, నాయకులు ఇసనాక సనీల్‌రెడ్డి, కారంరెడ్డి రంగారెడ్డి , నాగిరెడ్డి రమేష్, బెల్లం నగేష్ నాయుడు, మల్లి, రామిరెడ్డి రాజేష్, నార్త్‌రాజుపాలెం సర్పంచ్ సుప్రియ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**సీతారామపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50 పుట్టినరోజు వేడుకల స్దానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోఅ య్యావారిపల్లి సర్పంచ్ చింతనబో యిన దుర్గాప్రసాద్‌యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా చిన్న నాగంపల్లిగ్రామంలో ఎంపిటిసి దుగ్గిరె డ్డి లక్ష్మీకాంతమ్మ వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ చిరుకుపల్లి శ్రీదేవిల ఆద్వర్యంలో నిర్వహించారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచారు.ఈకార్యక్రమానికి మాజీ కన్వీనర్ పాణం రమణయ్య,మాజీ ఎంపిపి ఎన్ అబ్రహాం,మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరపతయ్య,నాయకులు పొట్టి రామచంద్ర య్య, రాంమోహన్‌రెడ్డి,రేనాటి రమణయ్య, నేరం రామయ్య, మాచిరాజు వెంకటేశ్వరరాజు,తదితరులు పాల్గోన్నారు.

## ఇబ్రహీంని హత్య చేయడం దుర్మార్గం

**నెల్లూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త–వైద్యం** జగన్ పుట్టినరోజు కానుకగా ముస్లిం సోదరుడు, నరసారావుపేట ఇబ్రహీంని హత మార్చి జగన్‌కి బహుమతిగా ఆయన శవాన్ని వైసీపీ నేతలు అర్పించినట్లు ఉందని ఇది దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ నగర మైనార్టీ అధ్యక్షుడు సాభిర్‌ఖాన్ మండిపడ్డాడు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ళలో చరిత్రలో ఎనాడూ లేనివిధంగా ఏపీలో ముస్లిం మైనార్టీల ఆస్తులు ధ్వంసం చేయడం, వక్ఫ్‌బోర్డు ఆస్తులు కబ్జా చేయడం వాటిని ప్రశ్నించిన వారిని దారుణంగా హింసించడం, దారుణంగా హత్య గావించడమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. అబ్దుల్ సలాం కుటుంబం, హాజీర రేప్ కేసు, మిస్బా ఆత్మహత్య కొన్ని మసీదు ఇమాములకు ఇబ్బందులు కలుగచేయడమే కాకుండా పోలీసులతో వారిపై దౌర్జన్యాలు చేయిస్తున్నారని పేర్కొనారు. ఇన్ని సంఘటనలు చోటుచేసుకుంటున్నా ఎక్కడా కూడా ఇప్పటి వరకు పోలీసులు దాడులు, హత్యలు చేసిన వారిపై ఎలాంటి చర్యలు చేపట్టిన పాపాన పోలేదని విమర్శించారు. షేక్.ఇబ్రహీం కుటుంబానికి టీడీపీ మైనార్టీ సెల్ విభాగం అండగా ఉంటుందని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దమనకాండను ముస్లిం ప్రజానీకం గమనించి, రాబోయే ఎన్నికల్లో యావత్తు ముస్లింలందరూ వైకాపాకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన సూచించారు.

## కలుజులు మిట్టలో నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుక



**నెల్లూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త–వైద్యం** సౌత్‌మోపూరు గ్రామంలోని కలుజులుమిట్ట ఎస్టీ కాలనీలో నారా.బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలను నెల్లూరు రూరల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జలదంకి.సుదాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేస్తూ, నవతరం మహిళలకు ఆదర్శంగా నిలుస్తోన్న నందమూరి ఆడపడుచు, నారా ఇంటి వెలుగు నారా.బ్రాహ్మణికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాముజుల.ప్రదీప్, అన్నం.సుధాకర్‌గౌడ్, రామయ్య, బండి.సీనయ్య, మల్లిఖార్జున, నేరెళ్ళ.బాలకృష్ణ, మస్తానయ్య, మురళి, మహేంద్ర, అజయ్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినే



**కోవూరు,డిసెంబరు 21ప్రభాతవార్త :** ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిలను ఇది వరకే ప్రజానీకం ఎంపిక చేసుకున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి నిరంజన్‌బాబురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా మానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రజలకుఎ మెరుగైన పథకాలను అందించారన్నారు. నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు కూడా మార్చివేశారన్నారు. ప్రభుత్వాసుపత్రిలో గతంలో కంటే మరింత మెరుగైన సేవలు అందించేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారన్నారు. గతంలో ఏ పథకం పొందాలన్నా లబ్ధిదారులు జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడి పాలనలో అర్హత కలిగిన వారందరికీ పథకాలు అందుతున్నాయని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, రాజగోపాల్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, వైసీపీ నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, ఎం. చిరంజీవి, జెబేర్ బాషా, శివకుమార్‌రెడ్డి, సాయి కుమార్, జగదీష్, గంగవరం గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, తదితరులు ఉన్నారు.

## సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు



**కోవూరు,డిసెంబరు 21ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామని సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సొసైటీ కార్యాలయంలో బుధవారం సహకార సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు సొసైటీ ద్వారా ఎస్టీ, ఇతర రుణాలు 11 కోట్ల మేర అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్ఏవో రుణాలు 3.70 కోట్లు, హౌసింగ్ రుణాలు 20 లక్షలు, ఎల్‌టీ రుణాలు 11 లక్షలు, ఎస్ఎల్ఎఫ్ రుణాలు 18 లక్షల మేర రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యాంకు ద్వారా బంగారు నగలపై ఇప్పటివరకు 2.40 కోట్ల మేర రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం సొసైటీకి సంబంధించి ఇనమడుగు గ్రామంలో ఖాళీగా ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ఇప్పటికే తీర్మానించి అధికారులను కూడా పంపడం జరిగిందన్నారు. సొసైటీ సీఈవో కె. గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీ ప్రాంగనంలో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణం జరుగుతుందన్నారు. అదేవిధంగా సొసైటీ పరిధిలో పాటూరు, పోతిరెడ్డిపాలెం, గుమ్మలదిబ్బ, వేగూరు ప్రాంతాల్లో 40 లక్షల మేర వ్యయంతో గోదాము నిర్మాణాలు కొనసాగున్నాయన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు ఏ. ప్రసాద్, జి. జనార్థన్, ఎన్‌డీసీ సీఎస్ మేనేజర్ పి. సుధాకర్, తదితరులు ఉన్నారు.

## చెప్పినమాటకు కట్టుబడిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం మూడు సంవత్సరాలు అయిన నాలుగో సంవత్స రంలో ద్విగిజయంగా పరిపాలన సాగితుందని, మ్యానిపెస్టులో చెప్పిన విధంగా నవరత్నాలులో భాగమైన సంక్షేమపథకాలు పూర్తి స్దాయిలో అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వవ్వేరు బ్యాంకు సూరా శ్రీనివా సులురెడ్డి ప్రసశంసించా రు.బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన జగన్‌మోహ న్‌రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా ఆయన కేకున్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతు ఆదర్శ ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్ర మంలో భాగంగా మొదట దివంగత నేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్ష్,చల్లాయపాలెం వెంకయ్య,సర్పంచ్ ఓడా పెంచలయ్య,మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్ష్,పఠాన్ మహబూభాషా, ప్రసాద్‌రెడ్డి, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, కౌన్సిలర్ రహమత్‌భాషా,సర్పంచ్ రమణారెడ్డి,వవ్వేరు మార్కెటింగ్ డైరక్టర్ మురళీ,చల్లాయపాలెం శేషు పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## ప్రతిబావంతులకు బహుమతులు అందజేత



**కలిగిరి,డిశెంబర్21, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారంతోపాటు నాణ్యమైన విద్యనందించిన వారికి బహుమతుల ప్రదానం జరిగింది.చిన్న అన్నలూరు పంచాయితీలోని తూర్పు మాలపాలెం అంగన్వాడీ సెంటర్లో గురువారం సమీక్షాసమావేశం జరిగిం ది.ఈ సమావేశానికి చిన్నఅన్నలూరు సర్పంచి రాగి కుమారి ముఖ్య అతిదిగా పాల్గొనగా అంగన్ వాడీ కార్యకర్త ఆద్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్ల భలోపేతానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.అదేవిధంగా అంగన్‌వాడీ సెంటర్లలో పౌష్టికాహారంతోపాటు,నాణ్యమైన విద్య నందించివారికి సూఫర్‌వైజర్ బహుమతులు అందజే శారు. ఈకార్యక్రమంలో సచివాలయం మహిళాపోలీస్‌కోనేటి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## మెదడువాపు బాధితులకు ఆర్థికసాయం అందజేత



**నెల్లూరు,డిసెంబరు21 ప్రభాతవార్త– విద్య** నెల్లూ రురూరల్ మండలం నరు కూరు జనత్‌హుస్సేన్ నగ ర్‌కు చెందిన ఒకే కుటుం బంలోని జుబేరు,ఫసి యా లు గత కొంత కాలంగా మెదడువాపు వ్యాధితో బాధపడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న స్థానిక యువత హుస్సే న్‌భాషా, పెనుమల్లి రాజశేఖర్, గుంటక వంశీలు వారి మిత్రులతో కలిసి రూ. 10000 వేల నగదును సేకరించారు. వారు సేకరించిన నగదును బుధవారం చిరజీవి యువత రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్, గుడి హరిరెడ్డిల చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఏటూరి రవికుమార్ మాట్లాడుతు ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు మిత్రులు ఏకమై నగదును అందించటం అభినందీయమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమంలో మమల్ని కూడా భాగ్వాములను చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. బాధితులకు చిరంజీవి యువత కూడా అండగా ఉంటుందని, భవిష్యత్‌లో వారికి ఏ అవసరం వచ్చినా తాము తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. స్థానిక యువత ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్, ప్రశాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంగంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**సంగం డిసెంబర్ 21 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను సంగం మండలం వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. సంగంలోని చెక్‌పోస్టు సెంటర్‌లో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేకున్ కట్ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, పరిశీలకులు గురుమోహన్ పాల్గొన్నారు. కేకును కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాతు శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, కంఠాబత్తిన రఘునాదరెడ్డి ఆనంప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి, మర్రిపాడు ఎంపిటిసి సభ్యులు ముడిమల్లికార్జునరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, కరకంబాకం శంకరయ్య, పెంచ లరెడ్డి, జహంగీర్, శివకుమార్, జెండాదిబ్బ వైస్ ప్రెసిడెంట్ గుర్రం నరేష్‌గుప్తా, మాజీ జడ్‌పిటిసి సభ్యులు మడ గల దేవసహాయం, కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, కాకు మధుసూదన్‌యాదవ్, ఫణేంద్రరెడ్డి, పట్టాభిరా మిరెడ్డి, మానికల చందు, కొల్లి శ్రీదర్‌రెడ్డి, పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన చైర్‌పర్సన్, నుడా చైర్మన్



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లోని ఇనుగూరు సుబ్బారావు, ధనలక్ష్మీ కుమారుడు వివాహ మహోత్సవానికి నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాద్, బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం చైర్పర్సన్ మోర్ల సుప్రజ, పలువురు ప్రముఖులు హాజరైయ్యారు వధువరులు గౌతమ్‌కుమార్, వాసవిలను వారు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం జరిగిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు,

## విఎస్‌యూలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకులు




**వెంకటాచలం డిసెంబర్ 21 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వుడుకలు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో బుదవారం ఉపకులపతి ఆచార్య సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విఎస్‌యూ ఆవరణంలో మొక్కలు నాటారు. రెడ్ క్రాస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మోగా రక్తదానం శిబరాని ప్రారంబించి విద్యార్దులు రక్తదానం చేశారు. అనంతరం వీసి మాట్లడుతూ దేశానికి సుపరిపాలన అందించేందుకు సిఎంకు అయరోగ్యాలతో ఉండాలన్ని విద్యా వ్యవస్దకు అనేక కార్యక్రములు చేపట్టారన్నారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లడుతూ భారత దేశ చరిత్రలో విద్యార్దులు అభ్యున్నతికి పరితపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోనియాడారు. తలిల్లదండ్రలు బిడ్డలకు అస్తీ, అయితే ఆబిడ్డలకు తానిచ్చే అస్తి, విద్య మాత్రమేనని బావించి కోట్లాది రూపాయలతో విద్యా వ్యవస్దలు సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి దేనరు. ఈకార్యక్రములో ప్రిన్సిపాల్ ఆచార్య విజయనందన్ కుమార్‌బాబు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఉదయశంకర్ ప్రోగ్రాం ఆఫీసర్ కె, సునీత, విద్యా ప్రభాకర్, సుజా ఎస్ నాయర్, బి.వి సుబ్బారెడ్డి వీరారెడ్డి. తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు నారాయణ విద్యార్థిని ఎంపిక



**కోవూరు, డిసెంబరు 21ప్రభాతవార్త :** కోవూరులోని నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థిని గార్లపాటి నిఖిత అండర్-17 బాలికల క్రికెట్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈస్ట్ గోదావరి జిల్లా దేవరపల్లిలో ఈ నెల 23 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్ -17 బాలికల క్రికెట్ పోటీలకు తమ విద్యార్థి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ వందన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె నిఖితకు తర్ఫీదు ఇచ్చిన పాఠశాల పీఈటీ శేఖర్‌ను కూడా అభినందించారు.

## స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో పాల్గొనే విద్యార్ధులకు ప్రోత్సాహకాలు



**నెల్లూరు, డిసెంబరు21 ప్రభాతవార్త-విద్య** నేషనల్ స్పేస్ సొసైటీ నిర్వహించే ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో పాల్గేనేందుకు నగరంలోని స్థానిక రమేష్‌రెడ్డి నగర్‌లోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్దులకు నారాయణ సంస్థ టీషర్టులు, పుస్తకాలు, బ్యాడ్జులు వంటి ప్రోత్సాహకాలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కీర్త మాట్లాడుతు తమ విద్యార్దులకు చదువుతోపాటూ పోటీ పరీక్షల్లో కూడా రాణించే విధ ంగా ఉత్తమ శిక్షణ ఇస్తున్నామన్నారు. 2023లో నిర్వహించనున్న స్పేస్ సెటిలె మ్మెంట్ పోటీల్లో తమ విద్యార్దులు తప ్పక విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎజిఎం రమణారెడ్డి, కోఆరి ్డనేటర్ శ్రీనివాసులు, అకడమిక్ డీన యుగంధర్, ప్రసన్న, మమత, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాకాణిని సత్కరించిన ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్



**కావలి, డిసెంబరు 21 ప్రభాతవార్త** వ్యవసాయ శాఖా మాత్యులు కాకాణి గోవర్దన్‌రెడ్డిని కావలి ఎయంసి నూతన చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ దుశ్సాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మంత్రికి రాధాకృష్ణ, గోమాత విగ్రహాన్ని అందజేసి మంత్రి అభినందనలు అందుకున్నారు. సియం జన్మదిన సందర్బంగా కావలి జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం జరిగిన వేడుకల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ మంత్రి కాకాణిని సత్కరించి ప్రత్యేక బహుమతి అందజేసి అందరిని ఆకర్షించారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**కావలి, డిసెంబరు 21 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో రాణించి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు మంచిపేరు తేవాలని జిల్లా కలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు తెలిపారు. సియం జగన్ జన్మదినం సందర్భంగా బుధవారం కావలి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో, క్రీడా మైదానంలో జరిగిన కార్యక్రమాలలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ జిల్లాలో 23 వేల 749 బైజుస్ కంటెంట్‌తో రూపొందించిన ట్యాబ్‌లను వారం రోజుల్లో అందజేస్తామన్నారు. 20 వేల 869 మంది 8వ తరగతి విద్యార్థులకు, 2880 మంది ఉపాధ్యాయులకు ఈ ట్యాబ్‌లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలో నాడు-నేడు పథకం కింద మొదటి విడతలో 1059 పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. రెండో విడతలో 1370 పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీట వేశారన్నారు. విద్యా వ్యాప్తికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, ఎంపిపి కొండమ్మ, సమగ్ర శిక్ష ఎపిసి ఉషా రాణి, జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు, ఉప విద్యాశాఖాధికారి హరిప్రసాద్, కావలి ఆర్డీవో శీనానాయక్, కావలి డిడివో కనకదుర్గా భవానీ, కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, పాఠశాల హెచ్‌యం నీరజ, వైసిపి కావలి నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబురావు, వైసిపి నేతలు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి సోదరులు, గంధం ప్రసన్నాంజనేయులు, కనమర్లపూడి వెంకట నారాయణ, దామిశెట్టి సుధీర్‌నాయుడు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, ఈతముక్కల చందూరెడ్డి, వైసిపి నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాశ్వత ముఖ్యమంత్రిగా జగనే ఉండాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఉండాలని నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో ఎంపీ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మాగాంధీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాకు క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు ముందే మా జగనన్న పుట్టినరోజు పండుగ వచ్చిందని సంతోషం వ్యక్తపరిచారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక సీఎం జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వైసీపీ పాలనలో పేదల కళ్లలో ఆనందం చూస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి శాశ్వత సీఎంగా ఉండబోతున్నారని కొనియాడారు.

**జై జగన్ నినాదం కాదు ఒక నమ్మకం...** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ జై జగన్ అనే నినాదం మాకు ఒక నమ్మకం, ఒక భరోసా, ఒక విశ్వాసం అని ఉద్ఘాటించారు. ఆనాడు స్వాతంత్ర్యం కోసం సమరయోధులైన మహనీయులు ఏవిధంగా పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించారో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజకీయ స్వాతంత్ర్యం కోసం ఒకరుగా మొదలై లక్షలు, కోట్లాది మంది ప్రజలు ఆయన బాటలో నడుస్తున్నారని తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన పేదల సంక్షేమం దిశగా సాగుతుందన్నారు. కార్యక్రమం అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దామరవపు రాజశేఖర్, ఎస్ఆర్ ఇంతియాజ్, గోగుల నాగరాజు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టమూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, దార్ల వెంకటేశ్వర్లు, కలిపి శ్రీధర్‌రెడ్డి, షేక్ హాజీ మున్వర్, వడ్లమూడి, చంద్ర, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**ఇందుకూరుపేట డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలో కుడితిపాళెం గ్రామంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మహాత్మగాంధీ ఉపాధీ పధకం 50 శాతం నిధులు 17.50 లక్షలతో నూతనంగా నేర్మించిన భారత నిర్మాణ సేవాకేంద్రం వైఎస్ఆర్ హెల్త్ కేంద్రాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆరోగ్యకేంద్రం ద్వారా స్దానిక ప్రజలకు ఆరోగ్య వసతులు చేకూరుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మావూలూరు శ్రీనివాసులురెడ్డి, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్‌యాదవ్, యువనాయకుడు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, జడ్‌పి వైస్ చైర్మన్ జయలక్ష్మీ, గ్రామ సర్పంచ్ నాయుడు సురేష్, తహసిల్దారు సుబ్బయ్య, ఎంపిడిఒ బి కల్పన, వైసిపి నేతలున్నారు.

## ఇందుపూరులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి




**అల్లూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త** అల్లూరు మండలం ఇందుపూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. గతంలో తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు రేషన్ షాపుల ద్వారా పండుగుల సరుకులను అందజేశామని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కనీసం చక్కెర కూడా ఇవ్వడం లేదన్నారు. ఇదే కాలనీలో పక్కా ఇళ్లు, సిమెంటు రోడ్లు గతంలో నిర్మించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో జగనన్న ప్రభుత్వం దిగిపోయేది ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి, బుర్లా కృష్ణారెడ్డి, పెనుమల్లి శ్రీనివాసులురెడ్డి, పొనకా హర్షిత్‌రెడ్డి, అంబటి రాజేంద్ర, ఎండేటి హరి, చెంతాటి రాజశేఖర్‌బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల విద్యలో అత్యుత్తమ పనితీరు వాస్తవమేనా



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబరు 21ప్రభాతవార్త** దేశంలోని ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలలో పాఠశాల విద్యలో అత్యు త్తమ పనితీరు కనబరుస్తున్నాయనే వాస్తవం వాస్తవమేనా అని రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ బుధవారం పార్లమెంటులో ప్రశ్నిం చారు. ఇందుకు కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవి జవాబు ఇస్తూ అక్షరా స్యత విభాగం, విద్యామంత్రిత్వశాఖలు సంయుక్తంగా 70సూచిక ఆధా రిత పనితీరు గ్రేడింగ్ ఇండెక్స్‌ను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాం తాలలోని పాఠశాల విద్యా రంగంలో గ్రేడింగ్ చేయడానికి రూపొం దించబడిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2017-18 కాలంలో 728, 2018-19 కాలంలో 725, 2019-20 కాలంలో 811, 2020-21 కాలంలో 902 పనితీరు గ్రేడ్ ఇండెక్స్ స్కోర్‌ని చేరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రాల పనితీరు ఆధారంగా ఉపాధ్యాయుల శిక్షణ, రాష్ట్ర పాఠ్యపుస్తకాల విశ్లేషణ అభివృద్ధి చేయబడినట్లు తెలిపా రు. గణితంకిట్, ప్రారంభభాషా కిట్, ఉపాధ్యాయులు, పిల్లల స్నేహపూర్వక మూల్యాంకన పద్దతులలో శిక్షణ కల్పించినట్లు తెలిపారు. 12వ తరగతి వరకు కస్తూరా ్భగాంధీ బాలికా విద్యాలయాల అప్‌గ్రేడేషన్, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ ఏర్పాటు ఐటిసి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.

## భావితరాల ఉజ్వలభవితకు జగనన్న బాటలు



**వింజమూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త** భావితరాల విద్యార్థుల ఉజ్వల భవితకు జగనన్న బాటలు వేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ పోలీసు హౌసింగ్‌శాఖ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రి, పేట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందుగా జో ్యతిప్రజ్వలన గావించి అనంతరం చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డికి విద్యార్థులంటే ఎంతో ఇష్టమని అదేవిధంగా పేదలపట్ల గౌరవ భావం ఉంటుందని తెలిపారు. బీద గ్రామీణ విద్యార్థులు ఉన్నత చదవులు చదవాలని ఆశించి వైయస్ఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యకు పెద్దపీట వేశారన్నారు. పేద విద్యార్థులకు చదవులంటే ప్రభుత్వానికి ఖర్చు అదో గురుతరబాధ్యతగా ముఖ్యమంత్రి భావించి చదవుకునే ప్రతిచిన్నారి కుటుంబానికి పిల్లలను చదవిస్తే వారి తల్లిదండ్రులకు ఆర్థిక అండదండలు కల్పిస్తూ నాణ్యమైన చదువులు అందించేందుకు పాఠశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఉంచి నాడు-నేడు కార్యక్రమం ద్వారా కార్పోరేటుకు ధీటుగా ప్రభుత్వ పాంశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. విద్యావ్యవస్థలో అనే సంస్కరణలు చేశారన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యను అందిస్తున్నార న్నారు. జగనన్న చేపట్టిన సంస్కరణలతో విద్యార్థులు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గుచూపు తున్నారన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేని పరిస్థితి కనిపించేదని కానీ నేడు ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు నిండిపోయాయన్న బోర్డులు పెట్టే విధంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరిగిందన్నారు. కొంత మంది అభివృద్ధి జరగలేదంటూ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నార న్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడమే కాదని కరోనా సంక్షోభంలో కూడా మెరుగైన పాలన అందించి ప్రజల చేత కొనియాడబడుతున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వం పదికాలల పాటు ఉండాలని ప్రజలు జీవిస్తున్నారన్నారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని షుమారు 50కేజిల కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వై.మాళ్యాద్రి, జడ్పీటీసి గనపం బాలకృష్ణారెడ్డి, మాజీ మండల వైసిపి కన్వీనర్ మల్లాల కొండారెడ్డి, మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, ఒనిపెంట వెంకటసుబ్బారెడ్డి, గణపం రమేష్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు తాటిచెట్ల కాలేష, ఎంపిటిసిలు జి.మలిల్లఖార్జున, యాకసిరి భవాని, నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, జయంత్‌రెడ్డి, సుబ్బరాయుడు, మూలి కొండారెడ్డి, వై.సతీష్, దారా శ్రీరాములు, మాలేపాటి కొండపనాయుడు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కావలి పర్యటన కేక పుట్టించాలి



**కావలి, డిసెంబరు 21 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 29వ తేది కావలికి వస్తున్న సందర్భంగా భారీ స్థాయిలో విజయవంతం చేసి జిల్లాలోనే కేక పుట్టించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలి పారు. కావలి పట్టణ ఇందిరానగర్‌లోని ఎఎస్ఆర్ కళ్యాణమండపంలో బుధవారం సాయంత్రం టిడిపి 4వ క్లస్టర్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాలేపాటి పాల్గొని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతానికి అందరం కలిసికట్టుగా పనిచేసి చంద్రబాబు ప్రశంసలు అందుకోవడంతో పాటు కావలి టిడిపి ప్రత్యేకతను చాటిచెప్పాలన్నారు. ఈ పర్యటనను ఎంతో ప్రతిష్టాకరంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, 4వ క్లస్టర్ ఇన్‌చార్జ్ మన్నవ రవిచంద్ర, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్‌కన్వీనర్లు, వార్డు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వార్డు బాధ్యులు, టిడిపినేతలు పాల్గొన్నారు.

## క్రైస్తవ నేతల ఆలోచనల్ని పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తాం




**కావలి, డిసెంబరు 21 ప్రభాతవార్త** క్రైస్తవ నేతల ఆలోచనలు, మనోగతంను జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తెలిపారు. కావలి పట్టణంలో ప్రముఖ న్యాయవాది డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రీక్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు చేసిన సూచనలు తప్పనిసరిగా పవన్‌కళ్యాణ్‌కు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, జనసేన నేత కిషోర్‌లను క్రైస్తవ పెద్దలు దుశ్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిషప్ మార్టిన్ కాట్రగడ్డ, క్రైస్తవ పెద్దలు పాల్గొని క్యాండిల్స్‌ను వెలిగించారు.

## పేదల హృదయాల్లో చిరస్థాయిగా జగన్మోహన్‌రెడ్డి



**ఆత్మకూరు, డిసెంబర్21ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించి పేదల హృదయాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయాడని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో వైఎస్‌సిపి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు గురుమోహన్‌తో కలిసి ఆయన బుధవారం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ బస్టాండు సమీపంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 50కేజీల భారీ కేక్‌ను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కట్‌చేసి వైసిపి శ్రేణులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు మూడున్నర సంవత్సరాల వ్యవధిలో 2.5లక్షల కోట్లు వెచ్చించారన్నారు. దీని ప్రయోజనం భవిష్యత్తులో తప్పక కన్పిస్తుందన్నారు. విద్యకు పెద్దపీటవేస్తూ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి నాడు-నేడు పథకంలో విద్యాలయాల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి పుట్టినరోజును పురస్కరించుకొని రెడ్‌క్రాస్ భవనం వద్ద రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే స్వయంగా వడ్డించారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ లు జి.వెంకటరమణమ్మ, డాక్టర్ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు ఐవిరమణారెడ్డి, ఎన్.ప్రతాప్, పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, చేజర్ల జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, ఏఎస్‌పేట మండలాధ్యక్షురాలు బోయిళ్ళ పద్మజారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మొక్క జొన్న పంటను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**సీతారామపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త:**మండలంలోని అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో సాగులో వున్నమొక్క జొన్న పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వనురుల కేంద్రం డిప్యూటి ప్రాజక్టు డైరక్టర్ శివనారాయణ మాట్లాడుతు సమగ్ర సశ్యరక్షణ విధానం గురించి మొక్క జొన్నలో కత్తెర పురుగు నివారణ గురించి వివరించారు. వేరువాక శాస్త్రవేత్త డాక్టర్ సురేఖదేవి మొక్క జొన్న మిరపపంటలలో యాజమాన్యపద్దతులను వివరించారు.పెరమన్‌ట్రాప్ ఉపయోగించి పురుగులను నివారించేందుకు అవలంభించాల్సిన పద్దతులనుఏ వివరించారు.మొక్క జొన్నలో కత్తెర పురుగు నివారణకు ఒక ఏకరాకు వంద గ్రాములు హిమామోతిన్ బెంజాయిత్తు పిచికారి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఏడిఏ జిల్లా వనరుల కేంద్ర మారుతీదేవి,మండల వ్యవసాయాధికారి పి చెన్నారెడ్డి, ఏఇఒ నారాయణ, ఇఎఎ నరేంద్ర,రైతులు పాల్గొన్నారు.

## క్రిస్మస్‌కు ముస్తాబవుతున్న చర్చిలు



**మనుబోలు, డిసెంబరు 21 ప్రభాతవార్త:** మనుబోలులో క్రిస్మస్‌కు చర్చిలు ముస్తాబవుతున్నాయి. రెండేళ్ల కరోనా అనంతరం ఘనంగా క్రిస్మస్ జరుపుకునేందుకు అటు చర్చిలు ఇటు క్రైస్తవ కుటుంబాలు అన్ని ఏర్పాట్లలో తనమునలయ్యారు. ఏసు ప్రభువు జన్మదినాన్ని డిసెంబరు 25వ తేది క్రిస్మస్‌గా జరుపుకుంటారు. పల్లెల్లో ప్రార్ధనా మందిరాలు,పట్టణాలలో చర్చిలు ఇప్పటికే అలంకరణలు చేసి ఆదివారం క్రిస్మస్ కోసం పాస్టర్లు, కమిటీలు హడావుడి కనిపిస్తున్నాయి. చర్చిలు క్యారల్స్ ముగించగా మరికొన్ని చర్చిలు క్యారల్స్ పనిలో వున్నారు. ఈ ఏడాది క్రిస్మస్ ఆదివారం రావడం గమనార్హం. సౌత్ ఆంధ్రలూత్రన్ చర్చి బాప్టిస్ట్, ఎల్ఈఎఫ్, ఆర్‌సియం ఇంకా అనేక సంఘాలు క్రిస్మస్ పనులలో తలమునకలయ్యాయి. ఈ నేపధ్యంలో పట్టణాలలో రెడీమేడ్ షాపులు, వివిధ వ్యాపారాలు కితకితలాడుతున్నాయి. క్రిస్టియన్స్ ఇళ్లల్లో స్టార్లు, క్రిస్మస్ ట్రీలు హైలెట్‌గా కనిపిస్తున్నాయి. అలాగే క్రిస్మస్ తాత అలంకరణలు క్రిస్మస్ ప్రత్యేక ఆకర్షణ.

## ఎమ్మెల్యే మానుగుంట ఆధ్వర్యంలో సీఎం పుట్టిన రోజు వేడుకలు



**గుడ్లూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన గుడ్లూరులో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రముఖ్యమంత్రి కావడం ఎంతో గర్వకారణం అని, పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు తట్టుకోలేక రకరకాలుగా మాట్లాడుతున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాపిరెడ్డి, బిల్లా రమణయ్య, పారా జనార్ధన్, విష్ణులు పాల్గొన్నారు.

## రావూరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



**గుడ్లూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మండలంలోని రావూరు గ్రామంలో టీడీపీ ఆధ్వర ్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం జరిగింది మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ నేతలు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా అనేక సంస్థలు, వ్యక్తులు నుంచి కోట్లాది రూపాయలు చందాలు వసూళ్లు చేశారని ఆరోపించారు. చివరకు పుట్టిన రోజును కూడా వసూళ్ల కార్యక్రమానికి వాడుకున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులను బెదిరించి, టార్గెట్లు పెట్టి మరి వసూళ్లకు పాల్పడటం దారుణమన్నారు. వైసీపీ నేతల దుర్మార్గాలు రోజురోజుకు శృతిమించుతున్నాయని, ఏదో ఒక పేరు చెప్పి ప్రజలను పిండేస్తున్నారని విమర్శించారు. మూడున్నారేళ్లు నుంచి ఇలాంటి దారుణాలు ప్రజలు భరించి విసుగెత్తిపోయారని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపడం ఖాయమని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజల పరిస్థితి ఎలా ఉందో ఒక సారి గమణించాలని సూచించారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీకి మద్దతు పలకాలని నాగరాజు కోరారు. ఈకార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు గొల్లప్రోలు హరిప్రసాద్, గ్రామ నాయకులు పోలుగంగు కృష్ణ, పోలగంగు కోటయ్య, ఆవుల శ్రీనివాసులు, మండల నాయకులు బబ్బూరి నాగేశ్వరరావు, చిత్తారి మల్లిఖార్జున, నియోజకవర్గ బీసీ అధ్యక్షులు మద్దసాని కృష్ణ, మేకపోతుల రాఘవయ్య, గుత్తా మాలకొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణయ్య, మద్దసాని శ్రీనివాసులు, జాజుల కొండయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జగన్ సంక్షేమ పథకాలు చూసి మోసపోవద్దు



**ఉలవపాడు, డిసెంబరు 21,ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని ఆత్మకూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కందుకూరు టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పార ఈ టనాయకులు ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు, ముఖ్యమంత్రి అయ్యాక చేస్తున్న దుర్మార్గపు పాలన, నెరవేర్చని హామీలు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఛార్జీలు ఇంకా అనేక విషయాలనుప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ మరోసారి జగన్ అధికారంలోకి వసే ప్రజలకు కట్టుబట్టలు తప్ప ఇంకేమి మిగిల్చడని అన్నారు. తమకు వస్తున్న అరకొర సంక్షేమ పథకాలు చూసి ప్రజలు మోసపోవద్దని, వైసీపీ పాలనలో రాష్ట్రం ఎంత వెనుకబాటుకు గురైందో వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాకపోవడం వల్ల రాష్ట్ర అభివృద్ధి పాతికేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధిచెప్పి గద్దెదించేందుకు ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లం కృష్ణమోహన్, సర్పంచ్ నాలం గోవిందమ్మ, నెల్లూరు పార్లమెంటు తెలుగు రైతు కమిటీ సభ్యులు దామచర్ల సుబ్బారావు, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మద్దసాని మహేంద్ర, మాజీ సర్పంచ్ అమర్నేని రాములు, మండల పార్టీ ఉపాధ్యక్షులు దేవినేని హనుమంతరావు, మండల బీసీసెల్ ప్రధాన కార్యదర్శి ఎందేటి శ్రీనివాసులు, దామచర్ల వెంకటేశ్వర్లు, అమరనేని నాగయ్య, తలపనేని కొండలరావు, కొల్లి అవినాష్, దేవినేని శ్రీనివాసులు, దేవినేని శ్రీహరి, అమరనేని జగన్‌మోహన్‌రావు, గంటా కృష్ణ, నగళ్ళ హరిబాబు, రవి, కోటేశ్వరరావు, శివకుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దాన్యం లారీ బోల్తా



**కలువాయి డిసెంబర్ 21 ప్రభావార్త:**మండలంలోని కోటూరుపల్లి సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున పశువులు అడ్డురావడంతో తప్పింబోయి అదుపుతప్పి ధాన్యం లారీ బోల్తా పడింది. నంద్యాల నుండి చెన్నైకి వెలుతున్న ధాన్యం లారీ డ్రైవర్ ఎస్‌కె ముత్తూజా అతని క్లీనర్ ప్రమాదం నుండి తప్పించుకున్నారు.సంఘటనా స్ధలాన్ని పోలీసులు పరిశీలించారు.

## కలువాయి మండలంలో " ఇదేం ఖర్మ "



**కలువాయి డిసెంబర్ 21 ప్రభాతవార్త:** కలువాయి మండలంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణా ఆధ్వర్యంలో నిర్వహించారు.మండలంలోని పర్లకొండ చీపినాపి గ్రామాలలో పాల్గొని మండలంలోని పార్టీ కార్యకర్తలతో నాయకులతో ఇంటింటికి తిరుగుతు ఇదేం ఖర్మ కార ్యక్రమంపై ప్రజాభిప్రాయాన్ని స్వీకరించారు.అనంతరం జరిగిన రచ్చబండ కార ్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలతో ఆయన మాట్లాడారు.ఈకార్యక్రమంలో పార్టీ మండలాద్యక్షులు గోనుగుంట వెంకటేశ్వ ర్లునాయుడు,నియోజకవర్గ నాయకులు గడ్డం కిషోర్‌రెడ్డి,తెలుగుయువత మండలాద్యక్షులు చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి, టౌన్ అద్యక్షులు చిల్లకూరు ప్రసాద్, జగదల్‌నాయుడు,చంద్రయ్య, చీపినాపి సర్పంచ్ శ్రీనివాసులు, అనుబంధ కమీటి సభ్యులు,మండల కమీటి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సియం జన్మదిన వేడుకలు

**అల్లూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త:** అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఎంపిపి దర్శిగుంట శశిరేఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎంపిపి శశిరేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయన పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యాలయ ఆవరణలో మండల ఉపాధ్యక్షుడు జి.సురేంద్రబాబు, ఎంపిడివో శ్రీదేవిలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో కెల్లా రక్తదానం మిన్న



**వింజమూరు,డిసెంబరు 21 ప్రభాతవార్త:** దానాల్లో కెల్లా రక్తదానం మిన్న అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుహౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మెట్టుకూరి చింజీవిరెడ్డి పేర్కొన్నారు.బుధవారం ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి 50 జన్మదినాన్ని పురస్కరించుకుని రెడ్‌క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈసంధర్భంగా మెట్టుకూరి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలను ఆత్మీయంగా పలకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రం మొత్తం యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి స్వచ్చంధంగా రక్తదానం చేసి జగనన్నపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు.ఈరక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు.ఎంతో మంది ప్రమాదాలకు గురైన వారు రక్తం సకాలంలో అందక ప్రాణాలు కోల్పోతున్నారు.అలాంటి వారికి రక్తదాతలు ఇచ్చే రక్తం ఒకనిండు ప్రాణాన్ని కాపాడుతుందన్నారు.ఆరోగ్యవంతులు అందరూ రక్తదానం చెయ్యవచ్చన్నారు.ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గనపం బాలకృష్ణారెడ్డి,వైసీపీ మండల మాజీ కన్వీనర్ పల్లాల కొండారెడ్డి,మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి,ఒనిపెంట వెంకటసుబ్బారెడ్డి,బసిరెడ్డి జయంత్‌రెడ్డి,ఉంటా సుబ్బరాయుడు,ఎంపిటిసి సభ్యులు గువ్వల మల్లిఖార్జున,యాకసిరి భవాని,షేక్ కాలేష,వైసిపి నాయకులు,కార్యకర్తలు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు



**కలువాయి డిసెంబర్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కలువాయిలోని స్ధానిక బస్టాండ్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. మండలాద్యక్షురాలు ఆర్ లక్ష్మీదేవి కలువాయి సర్పంచ్ పెంచలమ్మ,ఎంటిసిలు, సర్పంచ్‌లు పాల్గొని కేకును కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి చేస్తున్న సేవలను వారు కొనియాడారు.ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెంచలనరసారెడ్డి,మాజీ మండల ఉపాధ్యాక్షులు మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, పార్టీనా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాభిమానమే జగనన్న ఆస్థి



**వింజమూరు,డిసెంబరు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ప్రజాభిమానమే జగనన్నకు ఆస్థి అని జడ్ ీటిసి సభ్యులు గనపం బాలకి ృష్ణారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వింజమూరు పంచాయతీ కార్యాలయం ఆవరణం లో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి 50 జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.కేక్‌ను కట్‌చేసి నాయకులకు,అభిమానులకు పంచిపెట్టారు.ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి యంగ్‌డైనమిక్ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారన్నారు.ఈరాష్ట్రంలో జరుగు తున్న సంక్షేమ అభివృద్ధి పనులను పక్కరాష్ట్రాల ముఖ్యమంత్రులు పరిగణలోకి తీసుకుని ఆయా రాష్ట్రాలలో ఇలా ంటి పథకాలను ప్రవేశపెట్టాలని ఆలోచనలో ఉన్నారన్నారు.రాష్ట్రంలోని పేదల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన సాగిస్తూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నార న్నారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల మాజీ కన్వీనర్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి,నాయకులు గనపం రమేష్‌రెడ్డి,ఒనిపెంట వెంకటసుబ్బారెడ్డి,ఇతర వార్డు సభ్యులు,యువత పాల్గొన్నారు.

## రాపూరులో ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రాపూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త:** రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను బుదవారం రాపూరులో ఘనంగా నిర్వహించారు. రాపూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో 50 కేజిల బారీ కేక్‌ను మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసి కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు,నాయకులకు కేక్‌ను పంచి పెట్టారు.అంతకు ముందు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనుఅందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జివితకాలం ముఖ్యమంత్రిగా వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోవైసిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహ రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, రాపూరుబిట్1, బిట్ 2 యంపీటీసిలు ఏటూరు గౌరి, రేవూరు రామచంద్రయ్య, కో ఆప్షన్ సయ్యద్, పలువురు గ్రామసర్పంచ్‌లు,యంపీటీసిలు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు హాజరైనారు.

## సియం జన్మదినం సందర్బంగా 43 యూనిట్ల రక్తదానం



**రాపూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుదవారం రాపూరు మండలంలోని వైసిపి నాయకులు 43 యూనిట్ల రక్తన్ని దానం చేశారు. ఈ సందర్భంగా యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి రక్తదానం చేసిన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఓఆర్ఎస్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే సియం జన్మదినాన్ని పురస్కరించుకోని ప్రభుత్వ క్లస్టర్ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, డాక్టర్ సరస్వతి,డాక్టర్ నర్మదా దేవి, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చెట్లను పరిరక్షించడం ప్రతి ఒక్కరి భాద్యత



**రాపూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త:** చెట్లను పరిరక్షించడం ప్రతి ఒక్కరి భాద్యత అని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాపూరు రేంజ్ అటవీ శాఖ ఆద్వర్యంలో జగనన్నపచ్చతోరణం కింద రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డితో కలసి బాలురు ఉన్నత పాఠశాలలో చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనం మాట్లాడుతూ ప్రతి విద్యార్ది నాటిన మొక్కను సంరక్షించాలని కోరారు. ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్టంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 8వ తరగతి విద్యార్దులకుఅధునిక విధ్యను బోధించేందుకు ట్యాబ్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులుబత్తిన పట్టాభి రామి రెడ్డి, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారాసింహా రెడ్డి,నెల్లూరు శివకుమార్ రెడ్డి,బోడ్డు మధుసూధన్ రెడ్డి, పలువురు అటవీశాఖాధికారులు పాల్గొన్నారు.

## కోనలో హుండీ ద్వారా నృసింహునికి రూ. 1 కోటి 7 లక్షల రాబడి

**పెంచలకోన(రాపూరు),డిసెంబరు 21 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి హుండీ ద్వారా రూ. 1,07,77,024 రాబడి వచ్చినట్లు ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి తెలిపారు. బుదవారం కోనలోని స్వామి వారి ఆస్ధాన మండపంలో స్వామి వారికి భక్తులు సమర్పించిన హుండీలోని కానుకలను లెక్కించారు. 85 రోజులకు గాను స్వామి, అమ్మవారు, అంజనేయ స్వామి వారి హుండీలలో భక్తులు రూ 1,01,90,468 రూపాయిలుకానుకలు సమర్పించారు. అలాగే అన్నదాన సత్రంలోని హుండీలో రూ. 5,86,556 రూపాయిలు సమర్పించారు. దీంతో పాటు మిక్సిడ్ బంగారు అభరణాలు 0.305 గ్రాములు, వెండి అభరణములు 4 కేజిల 100 గ్రాములు, వచ్చినటు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎండోమెంట్ ఇనస్పెక్టర్ చైతన్య,గ్రామ రెవెన్యూ అధికారి ,పోలీస్ అవుట్ పోస్ట్ సిబ్బంది,బ్యాంకు సిబ్బంది,పాల్గొన్నారు.

## మర్రిపాడులో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు,డిసెంబర్21ప్రభాతవార్త:**మర్రిపాడు మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో మంగళవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మర్రిపాడు మండల వైసిపి కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో మండల వైసిపి నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి 50కేజీల కేక్‌ను కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఉమ్మడిరాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా బొర్రా సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలోని వైసిపి నాయకులంతా కలసికట్టుగా పనిచేసి 2024లో జరిగే ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఆయన మండల నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి నాయకులు కోనంకి శ్రీనివాసులునాయుడు, కన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, ఎం.లక్ష్మీరెడ్డి, జి.రవీంద్రబాబు, ఎస్.మాధవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నారాయణస్వామి , వెంగళరెడ్డి, మైనార్టీనాయకులు ఎస్.కె.మౌలాలి, మండలంలోని వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.